## ఆత్మ సంబంధమయిన కట్టడపు రాయి నెం 58

## నీ లోని క్రీస్తు తరగని   జీవపు ఊట

### CHRIST IN YOU ,THE INEXHAUSTIBLE FOUNTAIN OF LIFE-58.

కీర్తనలు 36:9-10 "నీ యొద్ద జీవపు ఊట కలదు.  నీ వెలుగును పొందియే మేము వెలుగును చూచుచున్నాము.  నిన్ను ఎరిగిన వారియెడల నీ కృపను, యదార్థ హృదయముల యెడల నీ నీతిని ఎడతెగక నిలుపుము.

దేవునియొక్క ఆత్మ ద్వారా తిరిగి జన్మించిన మీకు దేవుడు క్రీస్తు యేసులో మిమ్మను నాటినపుడు, తరగని జీవపు ఊట అయి యున్నాడు (1 కొరింధీ. 1:30 ) నీ జీవిత ప్రయాణములో నీ స్వస్థత కొరకు , నీ రక్షణ కొరకు , నీ సంతోషము కొరకు , నీ యొక్క ఆనందము కొరకు, నీ జీవిత ప్రయాణములో నీకు అవసరమయిన సమస్తమును నీవు పరిశుద్ధాత్మను పొందినపుడు, నీలోనే ఉంచబడి యున్నది (యోహాను 1:16)

నీవు చేయవలసిన ఒకే కార్యము ఏమనగా నీవు ఉబుకుచూ త్రాగుతూ, త్రాగుతూ, ఉబుకుచూ, త్రాగుతూ, పెల్లుబుకుచూ హల్లెలూయా , సమస్తము అక్కడ యున్నది.  దానిని ఉబకనిమ్మ ఉబుకుచూ వెళ్లుము;త్రాగుచు వెళ్లుము; కలియ బెట్టుచూ వెళ్లుము.  బయటకు అందుకొనుచూ వెళ్లుము.  లోతయిన లోతులకు, ఉన్నతమయిన శిఖరములకు వెళ్లుము. అది అంతయు అక్కడ వున్నది.  ఎవరో ఒక దైవిక స్వస్థతదారుడు నీ దగ్గరకు వచ్చి నిన్ను స్వస్థపర్చ నవసరము లేదు .  దైవిక స్వస్థత ఇది వరకే కల్వరిలో కొనుగోలు చేయబడియున్నది.  (1పేతురు 2:24) నీవు చేయవలసిన ఒకే కార్యము ఏమనగా, క్రీస్తులో కల్వరిలో నాటబడుటయే .  ఎన్నడు ఎండిపోని ఉటనుండి త్రాగుము (యోహాను 4: 13-14), హల్లెలూయా.

త్రాగుటను గూర్చి మాట్లాడుము.  నేను పర్వతములలోనికి వెళ్ళేవాడిని.  నేను వెళ్లే ఒక నీటి ఊటను గూర్చి నేను వెళ్లి ఆలోచిస్తాను.  మరియు ఆ ఊట నేను ఎన్నడూ చూడని అత్యంత సంతోషకరమయిన ఊటగా ఎలా యున్నదో, ఎందుకు, అది ఎల్లవేళలా బుడగలు వేస్తూ ఉబుకుతూ , ఉబుకుతూ ఉంటుంది .  ప్రతి సంవత్సరము నేను అక్కడకు వెళ్ళినప్పుడు అది ఎల్లప్పుడూ ఉబుకుతూ ఉంటుంది.

నేను ఒక రోజున ఆ ఊటతో మాట్లాడుటకు కూర్చున్నాను . నేను అన్నాను ఓ ఊట, నిన్ను అంతా సంతోషముగా చేసేది ఏమిటి ?  ఎందుకంటే దుప్పి నీ నీళ్లు  త్రాగుతుందనా ?

అతడు అంటాడు, "ఎందుకు ? లేదు బ్రెన్ హాము సోదరుడా "నేనంటాను , "బహుశ ఎలుగుబంట్లు నీ నీళ్లు త్రాగు తున్నాయి  అదా నిన్ను అంత సంతోషముగా చేయునది ఏమిటి ? ఏది నిన్ను ఉప్పొంగునట్లు చేస్తుంది. ?

అతడంటాడు , "కాదు ".

నేనంటాను, "బహుశ నేను ప్రతి సంవత్సరము నేను ఇక్కడకు వస్తున్నందున, నీవు నన్ను ప్రేమిస్తావు ఆ కారణమును బట్టియే అది నిన్ను ఉబుకునట్లు చేస్తుందా ??

ఎందుకు ? అతడంటాడు, లేదు ఉబుకుచున్నది అది నేను కాదు, అది ఏదో నా వెనుక నన్ను త్రోయుచూ, నన్ను ఉప్పొంగుచూ ఉరుకునట్లు చేయుచున్నది ."

ఆ పాతకాలపు తిరిగి జన్మించిన క్రైస్తవునితో ఆలాగుననే యుండును. ఎంతగానో శబ్దము చేయునది అతడు కాదు . అది ఏదో అతని వెనుక యుండి అతనిని శబ్దము చేయునట్లు చేస్తుంది . అతనిని ఉబుకునట్లు చేస్తుంది, అతనిని అది బయటకు గెంటుచున్నది, అతనిని ఎత్తునకు , ఇంకా ఎత్తునకు, క్రీస్తులో లోతునకు, ఎంతో లోతునకు నెట్టుచున్నది. ఆమెన్ ఆది నిజము. అది వారు కాదు (1).

యేసుక్రీస్తు యొక్క జీవము ఆ వ్యక్తిలో జీవించుచున్నట్లయితే వారు ఆయనతో గుర్తించబడతారు. అది నీలోని క్రీస్తయియున్నాడు. (కొలస్సి 1:26-28) ఒక సంఘ సభ్యుడు కాదు , ఒక వ్యవస్థ కాదు, కాని ఒక పునరుధాన శక్తి, అది పరిశుద్ధాత్మయై యున్నాడు. అది నీ మీద యున్న గురుతై యున్నది. అప్పుడు నీ జీవితము ప్రతి లేఖనమునకు "ఆమెన్" చెపుతుంది.

వాగ్దానము దానిలో వ్రాయబడియున్నది. దేవుని ప్రతి వాక్యము విత్తనమై ఉన్నదీ .(మత్తయి 13:1-9).క్రీస్తు అయిన ఎన్నడూ ఎండిపోని జీవపు ఊట యోరన నాటబడి నట్లైతే ,విశ్వాసి తన ఊహ కు మించి త్రాగి బయటకు నెట్ట వలసి ఉన్నదీ.

(2) ఏలయనగా నీవు క్రీస్తును స్వీకరించినపుడు అది నీలో యున్నది. మనము క్రీస్తులో ఏకముగా నాటబడి యున్నాము. ఆయన హరించని జీవపు ఊటయై యున్నాడు (కొలస్సి 2:1-3) (3)

నీవు చేయవలసిన ఒకే పని ఏమనగా, నీవు రోగివై యున్నట్లయితే, నీకు ఏదైనా అవసరమై యున్న దేవుడు నిన్ను పరిశుద్ధాత్మతో నింపినపుడు, ఒకే ఆత్మ ద్వారా మనము ఒకే శరీరము లోనికి బాప్తీసము పొంది , నాటబడి యున్నాము (1కోరిందీ 12:13) మనము నేనంటాను, "బహుశ నేను ప్రతి సంవత్సరము నేను ఇక్కడకు వస్తునందున్న, నీవు నన్ను ప్రేమిస్తావు ఆ కారణమును బట్టియే అది నిన్ను ఉబుకునట్లు చేస్తుందా ??

మనము చేయవలసిన ఒకే పని యేమనగా, ద్రైవిక స్వస్థతను, మహిమలను, ఆ పాతచింతను మరియు అనుమానములను త్రాగుచు, త్రాగుచు, బయటకు నెట్టవలెను , దూరముగా నెట్టుము , మరియు నూతన జీవమును లోనికి తెమ్ము , ఆత్మ సంబంధమయిన నూతన ఫలములను ఉత్పత్తి చేయుము (గలతి 5:22)సరిగ్గా త్రాగుచూ యుందుము (4)

మనము త్రాగుచూ యుండగా, మనము ఎదుగుతాము. అయితే చెట్టు త్రాగుటకు నిరాకరించినట్లయితే అప్పుడు చెట్టు ఎదుగలేదు. ఇప్పుడు మీరు దానిని నమ్మగలిగినట్లయితే వ్యక్తిగతముగా (5)

నీవు ఆయనలో నాటబడియున్నట్లయితే, నీవు చేయవలసిన ఒకే పని ఏమనగా , ఈ భూసంబంధమయిన ప్రయాణములో నీకు ఏది అవసరమై యున్నప్పటికీ, అయన మంచితనమును త్రాగుము , బయటకు నెట్టుకొనుము . ఇది అంతయూ త్రాగుటయై యున్నది. విశ్ర మించుట సమాధానము. అది నీవు పోరాడేది. "కాదు నీవు పెనుగులాడేది కాదు , నీవు లాగేది కాదు , అలాగయితే నీవు దానిని చేసినపుడు, నీవు ప్రాతినిధ్యము వహిస్తున్న ఉద్దేశ్యమునే నీవు ఓడించుచున్నావు.

క్రైస్తవ్యము అనగా ఏదో కాదు, నీవు దేవుడిని భిక్షమెత్తవలసిన పని లేదు ఏడ్చుట, మొఖ్ఖపెట్టుట, ఉపవాసముండుట , ఆకలిగొనుట, మరియు ఆయన యొద్దకు వెళ్ళుటకు

అవన్నియు చేయుట, నిశ్చయముగా కాదు. నేను ఉపవాసమును అవమానపర్చుట లేదు. ఉపవాసమందు నాకు నమ్మిక యున్నది. నిశ్చయముగా.

కాని నీవు ఉపవాసమున్నప్పుడు, నీవు ఆకలిగొనవు, యేసు ఉపవాసము గుండా వెళ్లిన తరువాత, అయన ఆకలిగొన్నాడని బైబిలు చెప్పింది. దేవుడు నిన్ను ఉపవాసముండునట్లుగా చేస్తాడు. (యెషయా 58:6-8) నీకై నీవుగా దానిని చేయవు .నీవు దానిని చేయలేవు .

క్రియల ద్వారా నీవు పనులు చేయలేవు. అది కృప ద్వారాయైయున్నది. దేవుని సార్వభౌమాధికార కృప ద్వారా ... (ఎఫెసీ 2:8-10) (6)

మనము చేయవలసిన ఒకే పని యేమనగా, దైవిక స్వస్థతను, మహిమలను, ఆ పాతచింతను మరియు అనుమానములను త్రాగుచు, త్రాగుచు, బయటకు నెట్టవలెను , దూరముగా నెట్టుము , మరియు నూతన జీవమును లోనికి తెమ్ము , ఆత్మ సంబంధమయిన నూతన ఫలములను ఉత్పత్తి చేయుము (గలతి 5:22)సరిగ్గా త్రాగుచూ యుందుము (4)

ఇప్పుడు, నీవు చెట్టుతో ఏమి చేస్తావు? నీవు దానిని అక్కడ యుంచావు . ఆ నెలలో యుంచి, దానిని నాటావు, తరువాత నీవు దానికి నీరు కడతావు, ఇప్పుడు, ఆ చిన్న చెట్టు ఏమి చేస్తుంది? ఆ చిన్న చెట్టు భూమి నుండి నీటిని లాగుకుంటుంది మరియు అది నీటిని త్రాగుచు, త్రాగుచు , త్రాగవలసియున్నది. అది దాని భాగమును త్రాగవలసియున్నది. మరియు అది త్రాగుచుయుండగా, అది బయటకు నెట్టుతుంది . కొద్దికాలము తరువాత, అది కొమ్మలను బయటకు నెట్టుతుంది. తరువాత అది ఆకులను బయటకు నెట్టుతుంది తరువాత అది మొగ్గలను బయటకు నెట్టుతుంది. తరువాత అది ఆపిల్ పండ్లను కాస్తుంది . కేవలము అది త్రాగుచు మరియు బయటకు నెట్టుచున్నది.

అది నీవేయైయున్నావు, నీవు క్రీస్తులో ఏకముగా నాటబడియున్నప్పుడు, మనము చేయవలసిన ఒకే కార్యము ఏమనగా, ఆయన వాగ్దానము నుండి త్రాగి, బయటకు నెట్టుకొనుటయే నీవు క్రీస్తును స్వీకరించినపుడు, నీకు అవసరమయిన సమస్తమును నీలోనేయున్నది. కారణము క్రీస్తు నీలో యున్నాడు. నీవు తిన్నగా అయన వాక్యము నుండి, ఆయన జీవము నుండి త్రాగుచూ, బయటకు నెట్టుకొనుము. ఓ, అవును మనమీదకు వచ్చు నీరు ఆయనేమై యున్నాడు. ఆయనే జీవమైయున్నాడు. (7)

ఆయన ఎన్నడు ఎండిపోని నిత్య జీవపు ఊటయైయున్నాడు, దానిని నమ్ము ఎవరికైనా బైబిల్లోని ఏ దైవిక వాగ్దానమునైనా ప్రత్యక్షపర్చుటకు ఆయన ఇక్కడయున్నారు. ఆమెన్. అవునండి. నీవు చేయవలసిన ఒకే కార్యము త్రాగుటయే, ఊట యొద్దకు వచ్చి త్రాగుము. నీవు తృప్తి చెందు వరకు త్రాగుము, నీవు ఆయనను హరించలేవు లేదండి. ఆయన పరిపూర్ణముగా హరించబడలేనివాడు, కాబట్టి నీవు త్రాగుము, త్రాగుము, మరియు త్రాగుము. నీవు నీ యొక్క స్వస్థతను లోనికి త్రాగవచ్చును. నీవు నీ యొక్క రక్షణను లోనికి త్రాగవచ్చును . కేవలము వచ్చి త్రాగుము, దప్పిగొనిన వానిని వచ్చి త్రాగనిమ్ము (యోహాను 7:37-39) ఆమెన్ ఆయన ఇక్కడ యున్నాడని నాకు తెలుసు, ఆయన ఇక్కడ యున్నాడు, మనము ఆయనను చేయనిచ్చినట్లయితే ఆయన అత్యధికముగా సమృద్ధిగా కార్యములు చేస్తారు (తె " త" దారుడు

) సమస్య ఏమిటనగా, నీవు త్రాగుటలేదు. అది నిజము. నీవు త్రాగుటలేదు. ఆయన హరింపబడని జీవపు ఊటయియున్నాడని నీవు నమ్మవా? భూదిగంతములలో యున్న వారలారా, నా యొద్దకు వచ్చి త్రాగండి ? (9)

పరిశుద్ధాత్మ ద్వారా మనము ఆయనలో నాటబడియున్నాము. అలాగయితే ఆయన నుండి త్రాగుము. ఒక క్రైస్తవుడయినా ప్రతి వ్యక్తి .. నీవు త్రాగనంత కాలము. నీవు ఎంతగా క్రీస్తు నొద్దకు వచ్చినప్పటికీ, దయ్యము దానిని లెక్కచేయడు. నీవు భోజనపు బల్లనొద్ద నిలబాడ్డావు. నీ నోటిలో లాలాజలము ఊరుచున్నది. నీవు అంటావు నేను ఇక్కడ యున్నాను. నీవు నీ విశ్వాసమను కార్యము చేయుటకు భయపడుచున్నావు. (10)

ప్రతి విమోచన దీవెన నీకు చెందియున్నది, కేవలము త్రాగుము, త్రాగుము మరియు బయటకు నెట్టుకొనుము, అంతవరకే , నీకు అవసరమైన సమస్తము నీలోనే యున్నది (`2 కొరింథీ 4:7) నీవు పరిశుద్ధాత్మను పొందినపుడు (ఎఫెసీ 1:13-14), ఇక్కడ మరియు మహిమకు మధ్య నీకు అవసరమయిన సమస్తము తిన్నగా ఇప్పుడు నీలోనే యున్నది. నీకు అవసరమయినది విశ్వాసము కాదు . నీవు విశ్వాసమును కలిగి యున్నావు నీవు పరిశుద్ధాత్మను కలిగి యున్నట్లయితే, ఏలయనగా అయన విశ్వాసమై యున్నాడు. (2కొరింథీ 4:13, గలతి 2:19-20) అయితే నీవు తెలుసుకొనవలసిన విషయము ఏమనగా, విశ్వాసమును ఎలా వాడాలో ఎరుగుటయే, నా భావము ఏమిటో చూశారా ? దానిని ఎలా వాడాలో నీవు సరిగ్గా గ్రహించినట్లయితే, నీవు చేయగలిగే దాని కంటే, లేక నీవు ప్రభువుని గూర్చి ఆలోచించే దాని కంటే అత్యధికముగా సమృద్ధిగా నీవు చూస్తావు (ఎఫెసీ 3:20-21), (11)

ఈ రోజున క్రైస్తవునితో యున్న చిక్కు ఏమిటో నేను చెపుతాను, నీ యొక్క పరిశుద్ధాత్మ బాప్తిస్మము వలన కలిగిన నీ లాభముల వాటాలను పొందుకొనుటలేదు. లోనికి లాగుకొనండి , త్రాగండి, త్రాగండి , త్రాగండి, నీవు రక్షణను బయటకు నెట్టు వరకు త్రాగుము. దైవిక స్వస్థతను బయటకు నెట్టుము, పరిశుద్ధాత్మ బాప్తిస్మమును బయటకు నెట్టుము. కేవలము త్రాగుము, త్రాగుము, త్రాగుము (12) ..

అతి చిన్న చెట్టును తీసుకోండి. అది క్రీస్తులో ఒక యవ్వన బిడ్డయై యున్నది , అది నీటి ఊటనొద్ద యుంచబడింది. అదే హరింపబడని క్రీస్తు జీవము. అప్పుడు నీవు క్రీస్తులో నీ స్థానములో యుంచబడ్డావు. పరిశుద్ధాత్మ యొక్క ఈ లక్షణములన్నియు నీలో జీవిస్తాయి (2 పేతురు 1:3-11)

నీవు చేయవలసిన ఒకే పని ఏమనగా త్రాగుచూ యుండుటయే, అది నీటిలో నుండి దాని పోషక పదార్థములను పొందుతుంది. మరియు క్రైస్తవుడు వాక్యంలో నుండి అతని పోషక పదార్థములను పొందుతాడు. అప్పుడు నీవు త్రాగుతావు, ఎక్కువ త్రాగుతావు బయటకు విస్తరిస్తావు, బయటకు నెట్టుకుంటావు. రక్షణను బయటకు నెట్టుతావు . పరిశుద్ధాత్మ ద్వారా బయటకు నెట్టుతావు . ఆ చచ్చుబడిన చెయ్యి తిన్నగా వచ్చువరకు బయటకు నెట్టుము. సరిగ్గా త్రాగుచు యుండుము. త్రాగుము! నీవు ఇక ఎంత మాత్రం త్రాగలేనంత వరకు త్రాగుము . నీవు నీ యొక్క వేదాంతమును మర్చిపోయి దేవుని నమ్మ

వరకు, నీవు నిండుగా త్రాగువరకు త్రాగుము. నీవు బాగుగా యుండువరకు త్రాగుము, మరియు కేవలము త్రాగుతూనే యుండుము. ఆమెన్ దేవుడు జీవించును. (14).

హరించని జీవపు ఊట యేసుక్రిస్తుయై యున్నాడు. ఆయన ఎవరైయున్నారు వాక్యము, మారనివాడు, వాక్యము,జీవము, ఊట, నిన్న నేడు, నిరంతరమూ ఒకే రీతిగాయున్నాడు (హెబ్రీ 13:8) నిజమైన విశ్వాసి అది అత్యున్నతమైన సంతోషమైయున్నది. అతని అత్యున్నతమయిన జీవము అతని అత్యున్నతమయిన తృప్తి యై యున్నది. (యోహాను 10:10) పంపుకొట్టుట లేదు . లాగుట లేదు, చేరుటలేదు, విశ్వసించుటకు నమ్మువారికి అయన అదే యై యున్నాడు. (15).

ఊటయొద్దకు రండి, ఆమెన్ బుగ్గ బావి , నిత్యము జీవించుచున్న క్రీస్తు యొక్క సన్నిదికి అయన హరించబడని జీవపు ఊట యై యున్నాడు. నీవు ఎంత ఎక్కువగా అయన నుండి పొందుతావో, అది అంతా తాజాగా ఉంటుంది. అంత చల్లగా ఉంటుంది, అంత శ్రేష్ఠముగా ఉంటుంది. అంత రుచిగా అది ఉంటుంది. ఇప్పుడు నేను ఆయనను ముప్పయి మూడు సంవత్సరాల నుండి సేవించుచున్నాను , మరియు ప్రతి రోజు అది మునుపటి రోజు యున్న దాని కంటే ఇంకా తియ్యగా మారుచున్నది.ఈ నీళ్లు త్రాగినట్లయితే నీవు ఎన్నడూ తప్పి గొనవని ఆయన అన్నాడు (యోహాను 6:35 అది ఎంత గొప్పదై యున్నదో గమనించు. ఓ

ఈ రోజు మనలో అనేకులు చేసినట్లుగా ఇశ్రాయేలు చేసింది. వారు జీవజలముల ఊట విడిచి, తొట్లను తమకు తొలిపించుకొనుటకు వెళ్లారు (యిర్మీయా 2:13) ఇప్పుడు సంఘమునకు నునుపు చేయుట అవసరము లేదు. దానికి ఒక ముఖ మార్పిడి అవసరము లేదు. దానికి ఒక జన్మ అవసరమై యున్నది (యోహాను 3:3-5) దానికి మార్పు అవసరము. ఏదో సంభవించవలసి యున్నది. మన సరిహద్దులను బలపర్చుట కాదు, క్రొత్త సభ్యులను లోనికి తెచ్చుట కాదు . ఉజ్జీవముగా మనము కలిగియున్న దానిని ఉజ్జీవింపచేయుట, అదే మనకు ఎంతో అవసరమైయున్నది . ఈ రోజున క్రైస్తవునితో యున్న చిక్కు ఏమిటో నేను చెపుతాను, నీ యొక్క పరిశుద్ధాత్మ బాప్తిస్మము వలన కలిగిన నీ లాభముల వాటాలను పొందుకొనుటలేదు. లోనికి లాగుకొనండి , త్రాగండి, త్రాగండి , త్రాగండి, నీవు రక్షణను బయటకు నెట్టు వరకు త్రాగుము. దైవిక స్వస్థతను బయటకు నెట్టుము, పరిశుద్ధాత్మ బాప్తిస్మమును బయటకు నెట్టుము. కేవలము త్రాగుము, త్రాగుము, త్రాగుము (12)

ఊటయొద్దకు రండి, ఆమెన్ బుగ్గ బావి , నిత్యము జీవించుచున్న క్రీస్తు యొక్క సన్నిదికి. అయన హరించబడని జీవపు ఊట యై యున్నాడు. నీవు ఎంత ఎక్కువగా అయన నుండి పొందుతావో, అది అంతా తాజాగా ఉంటుంది. అంత చల్లగా ఉంటుంది, అంత శ్రేష్ఠముగా ఉంటుంది. అంత రుచిగా అది ఉంటుంది. ఇప్పుడు నేను ఆయనను ముప్పయి మూడు సంవత్సరాల నుండి సేవించుచున్నాను , మరియు ప్రతి రోజు అది మునుపటి రోజు యున్న దాని కంటే ఇంకా తియ్యగా మారుచున్నది. ఈ నీళ్లు త్రాగినట్లయితే నీవు ఎన్నడూ తప్పి గొనవని ఆయన అన్నాడు (యోహాను 6:35 అది ఎంత గొప్పదై యున్నదో గమనించు. ఓ

ఈ రోజు మనలో అనేకులు చేసినట్లుగా ఇశ్రాయేలు చేసింది. వారు జీవజాలముల ఊట విడిచి, తొట్లను తమకు తొలిపించుకొనుటకు వెళ్లారు (యిర్మీయా 2:13) ఇప్పుడు సంఘమునకు నునుపు చేయుట అవసరము లేదు. దానికి ఒక ముఖ మార్పిడి అవసరము లేదు. దానికి ఒక జన్మ అవసరమై యున్నది (యోహాను 3:3-5) దానికి మార్పు అవసరము. ఏదో సంభవించవలసి యున్నది. మన సరిహద్దులను బలపర్చుట కాదు, క్రొత్త సభ్యులను లోనికి తెచ్చుట కాదు . ఉజ్జీవముగా మనము కలిగియున్న దానిని ఉజ్జీవింపచేయుట, అదే మనకు ఎంతో అవసరమైయున్నది (17)

**REFERENCE**

**1.SHOW US THE FATHER AND IT WILL SATISFY US PARA42-43**

**2.THE TOKEN PARA 123**

**3.HEAR YE HIM PARA E 20**

**4.SHOW US THE FATHER PARA 63-64**

**5.ONE IN A MILLION PARA 87**

**6.THE INNER VEIL PARA 25**

**COMPILED BY PASTOR.GERD RODEWALD,GERMANY**

**TRANSLATED BY PASTOR.DANIEL KATTUPALLI ,ANDHRA PRADESH,INDIA.**